తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
1 మార్చి 2026



Follow :



- సొంత మండలంలో గుంతల రోడ్లు.. అభివృద్ధి ఆలోచన లేదు
- చిట్టిగిద్ద నుంచి వట్టిమీనేపల్లి వరకు ఎన్నో ప్రాణ నష్టాలు
- సొంత గ్రామం మాత్రమే అభివృద్ధి.. మిగతా గ్రామాలు నిర్లక్ష్యం
- పార్టీ మార్పులే తప్ప అభివృద్ధి లేదని కాంగ్రెస్ నాయకుల ఆరోపణ
- సీఎం ఆదేశాలు మట్టిలో కలిపాడని కార్యకర్తల ఆవేదన

# ఎమ్మెల్యే గారు..
# కంకర తేలిన రోడ్లపై కనికరమేది?

## 15 ఏళ్లుగా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న చేవెళ్ల ఎమ్మెల్యే

**నవాబుపేట్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):** చేవెళ్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత మండలం నవాబుపేట్‌లోని గ్రామాల్లో గుంతలు గుంతలుగా ఉన్న రోడ్లను సరిచేయాలన్న ఆలోచన కూడా లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్నా సొంత మండలాన్ని అభివృద్ధి చేయకపోవడం దారుణమని విమర్శించారు.

చిట్టిగిద్ద గేటు నుంచి వట్టిమీనేపల్లి వరకు, పులుమామిడి నుంచి మాదిరెడ్డిపల్లి గేటు వరకు, ఎల్లకొండ గేటు నుంచి పూలపల్లి గేటు వరకు, చిట్టిగిద్ద గేటు నుంచి చిట్టిగిద్ద రైల్వే స్టేషన్ వరకు, ఎక్కమామిడి గ్రామం దగ్గర బీటీ రోడ్లను సరిచేయాలన్న ఆలోచన కూడా ఎమ్మెల్యేకు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చించల్‌పేట్‌లో తన సొంత గ్రామాన్ని మాత్రమే పూర్తి అభివృద్ధి చేసి, మిగతా గ్రామాలను తుంగలతో తొక్కినట్టు ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. చిట్టిగిద్ద గేటు నుంచి వట్టిమీనేపల్లి వరకు గత 15 ఏళ్లలో ఎన్నో వాహనాలు బోల్తా పడి, ఢీకొని ప్రజలు ప్రాణాలు కోల్పోయినా ఎమ్మెల్యేకు కనికరం లేదని, తన ఆస్తుల మీద మాత్రమే దృష్టి పెట్టి ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్నారని వెంకటయ్య ఆరోపించారు. పార్టీలు మారడమే తప్ప అభివృద్ధి చేయాలన్న ఆలోచన లేదని, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌కు, మళ్లీ కాంగ్రెస్‌కు వెళ్లడం నీ ఆనవాయితీ అని విమర్శించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ఆదేశాలు జారీ చేస్తున్నా వాటిని మట్టిలో కలిపేసి సొంత అభివృద్ధికి మాత్రమే పడుతున్నారని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా గుంతల మయమైన రోడ్లను సరిచేయకపోవడం దారుణమని, మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాలు, ➤లోపలి పేజిలో

## ఉప్పల్‌లో డబుల్ బెడ్రూమ్
# ఇళ్ల పేరుతో భారీ మోసం

- సుమారు రూ.1.8 కోట్లు వసూళ్లు.. 80 మందికి పైగా బాధితులు
- మరియమ్మ అనే మహిళపై ఆరోపణలు.. పోలీసులు కేసు నమోదు
- ప్రభుత్వ పథకాల పేరుతో మోసాలు పెరుగుతున్నాయి.. అప్రమత్తంగా ఉండాలి
- నగదు, ఫోన్‌పే, ఆన్‌లైన్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా వసూళ్లు
- బాధితుల ఆవేదన.. జీవిత పొదుపులు, అప్పులు చేసి మోసపోయాం



మెయిన్‌లో..




➤ మెయిన్‌లో..

## రెనోవా సెంచరీ హాస్పిటల్స్‌లో బోన్ మారో ట్రాన్స్‌ప్లాంట్, సెల్యులర్ థెరపీ యూనిట్ ప్రారంభం

- క్యాన్సర్ చికిత్సల్లో అత్యాధునిక కార్-టి సెల్ థెరపీ సౌకర్యం
- ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అంతర్జాతీయ సేవలు
- రక్త క్యాన్సర్ రోగులకు కొత్త ఆశాకిరణం
- హైదరాబాద్‌లో రక్త క్యాన్సర్ చికిత్సలో మైలురాయి
- సికిల్ సెల్ అనీమియా వంటి వ్యాధులకు అధునాతన చికిత్సలు

## ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీయకండి

**తపస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు పూజరి రమేశ**





**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర విద్యా కమీషన్ ప్రభుత్వానికి అందజేసిన సిఫారసులు ఉపాధ్యాయుల మనోభావాలను దెబ్బ తిసే విధంగా, ఉపాధ్యాయుల ఆత్మ గౌరవంను భంగంశ్రీ కలిగించే విధంగా ఉన్నాయని వాటిని వెంటనే సవరించాలని తపస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, పూజరి రమేశలు అన్నారు. ఈ సందర్భంగా వారు మీడియా తో మాట్లాడుతూ అన్నారు. విద్యా కమిషన్ తన నివేదిక లో పాఠశాలలో మౌలిక వసతులు పెంపుదల, జాతీయ నూతన విద్యా విధానం అమలు, అధికారుల పర్యవేక్షణ మరియు నూతన టీచర్ల నియామకాలు గురించి కాకుండా తమకు సంబంధం లేని విషయం అయిన ఉపాధ్యాయుల వేతనాల గురించి మాట్లాడుతూ వారికి ఎక్కువ వేతనాలు ఉన్నాయని సమాజం దృష్టిలో వారిని కించపరిచే విధంగా మాట్లా డటం చాల దారుణం అని అన్నారు. ప్రపంచంలోనే అన్నీ వృత్తులలోకెల్లా గొప్ప వృత్తి ఉపా ధ్యాయ వృత్తి, ఎన్నో వృత్తుల వారిని తయ్యారు చేసే ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కించ పరిచే సిఫారసులను వెంటనే సవరించాలని, టీచర్లకు భోధనేతర పనుల నుండి మినహాయిం పు ఇవ్వాలని, జిహెచ్ఎం పోస్టులు 100శాతం ప్రమోషన్‌ల ద్వారానే చేపట్టాలని అన్నారు.

## సృజనాత్మకత, పరిశోధనా ఆసక్తి పెంచేందుకు
# సైన్స్ ఫెయిర్ దోహదం

- శాస్త్రీయ దృక్పథం పెంపొందించే కార్యక్రమాలు మరింత విస్తరించాలి : భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్‌పేట్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** గ్రేటర్ మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దేవరయాంజాల్‌లోని సెయింట్ మేరీస్ స్కూల్‌లో విద్యార్థులు ఉత్సాహంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి హాజరై, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహా రెడ్డి, స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ నీరజా మైకల్‌తో కలిసి రిబ్బన్ కట్ చేసి సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులు సైన్స్‌కు సంబంధించిన వివిధ అంశాలపై రూపొందించిన నమూనాలు, ప్రయోగాలు, ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు, ఆరోగ్య సంరక్షణ వంటి విభిన్న అంశాలపై విద్యార్థులు రూపొందించిన స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి.

ముఖ్య అతిథి భీమిడి జైపాల్‌రెడ్డి ప్రతి స్టాల్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వారు చేసిన ప్రాజెక్టులపై ప్రశ్నలు అడిగి, వారి ప్రతిభను అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని పాఠశాల యాజమాన్యాన్ని ప్రోత్సహించారు. స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ నీరజా మైకల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పరిశోధనా ఆసక్తి, సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ సైన్స్ ఫెయిర్‌ను నిర్వహించినట్లు తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు.

# విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలి

## చౌదర్పల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బి.రవీందర్ గౌడ్



**బొంరాస్ పేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని చౌదర్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.రవీందర్ గౌడ్ అన్నారు.శనివారం మండల పరిధిలోని ఏర్పుమళ్ల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి మూడవ తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.జాతీయస్థాయిలో జరుగుతున్న ఎఫ్.ఎల్.ఎస్ పరీక్షలను బట్టి పాఠశాల స్థాయి నిర్ధారించడం జరుగుతుందన్నారు.అనంతరం పాఠశాల విద్యార్థులు సైన్స్‌డే ను పురస్కరించుకొని నిర్వహించిన సైన్సు ప్రయోగాలను పరిశీలించి విద్యార్థులతో వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రశాంత్, సర్దార్ పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



**షాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో టైలరింగ్ వర్కర్స్ ఆధ్వర్యంలో శనివారం టైలర్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ సృష్టికర్త ఎలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం షాబాద్ టైలర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా గాండ్ల వీరేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఉపాధ్యక్షులుగా తమ్మలి రమేష్, కార్యదర్శిగా సాజిత్ పాషా, ప్రచార కార్యదర్శిగా నర్సింలు నియమించబడ్డారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... సాధారణ వస్త్రాన్ని కత్తిరించి, కలిపి కుట్టి ఒక రూపు తెచ్చేది టైలర్ మాత్రమే అని అన్నారు. రోజురోజుకు పెరిగిపోతున్న రెడీమేడ్ వస్త్రాల వినియోగంతో కుట్టుమిషన్ పై ఆధారపడి జీవించే అనేక కుటుంబాల పరిస్థితి దీనంగా మారింది అని అన్నారు. ప్రభుత్వం తరపున కార్పొరేషన్ రుణాలు అందించి టైలరింగ్ వృత్తి మెరుగుపడేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కటికం శివకుమార్, శ్రీశైలం, ముజీబ్, సత్యం, రాకేష్ పాల్గొన్నారు.

# మహిళా మనులకు కేంద్రం గోప్పవరం

- ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ అభినందనీయం
- మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్



**తాండూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి):** గర్భాశయ క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర ప్రభుత్వం ఉచితంగా హెచ్‌పీవీ వాక్సినేషన్ అందించడం మహిళలకు, బాలికలకు వరంగా మారిందని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సాహు శ్రీలత లక్ష్మీకాంత్ పేర్కొన్నారు.కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం తెలుగు రాష్ట్రాల్లో హెచ్‌పీవీ వాక్సినేషన్ ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా సాహు శ్రీలత మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం లో ఉచిత హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించడం అభినందనీయమని అన్నారు. మహిళలు గర్భాశయ క్యాన్సం బారిన పడకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా వాక్సినేషన్ అందిస్తుందని తెలిపారు. 14 - 15సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్క అమ్మాయికి కేంద్రం ఈ వ్యాక్సిన్ ఉచితంగా వేయించుకోవచ్చని తెలిపారు. ప్రాథమిక ఆసుపత్రిలో, ఆశ వర్కర్లను సంప్రదించి వాక్సినేషన్ వేయించుకోవాలని సూచించారు. మహిళలకు, బాలికల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప్పల్‌లో బోగస్ ఓట్లపై అన్ని ప్రధాన పార్టీల ఆందోళన.. అధికారులకు వినతిపత్రం



**ఉప్పల్ (జనంసాక్షి):** ఉప్పల్ మున్సిపల్ పరిధిలో దొంగ ఓట్ల నమోదుపై రాజకీయ వర్గాల్లో ఉద్రిక్తత నెలకొంది. ఈ నేపథ్యంలో ఉప్పల్ డివిజన్‌లో బోగస్ ఓట్లను వెంటనే తొలగించాలంటూ అన్ని ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల అధికారులకు సంయుక్తంగా వినతిపత్రం సమర్పించారు.ఉప్పల్ మండల కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కలిసి సంబంధిత అధికారిని కలసి తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా వివరించారు. ఇటీవల ఓటరు జాబితా పరిశీలనలో ఒకే వ్యక్తికి రెండు చోట్ల ఓటు నమోదు కావడం, ఒకే ఇంటి చిరునామాతో అనేక పేర్లు చేర్చడం, ప్రాంతానికి చెందని వ్యక్తుల పేర్లు జాబితాలో ఉండటం వంటి అంశాలను వారు ప్రస్తావించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమైన పత్రం అని, అందులో లోపాలు ఉంటే ఎన్నికల పారదర్శకత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని పార్టీలు ఒక్కటిగా నిలిచాయని తెలిపారు.నిజమైన ఓటర్ల హక్కులను కాపాడేందుకు బోగస్ ఓట్లను వెంటనే తొలగించి, సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే ప్రత్యేక పరిశీలన బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ చేపట్టాలని సూచించారు. ప్రజాస్వామ్య బలోపేతానికి శుద్ధమైన ఓటరు జాబితా అవసరమని, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్డుల అభివృద్ధి ప్రధాన లక్ష్యం

- వార్డులలో నెలకోన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి
- మున్సిపల్ చైర్పర్సన్ నిరజబాల్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి):** మున్సిపల్ పరిదిలోని ప్రతి వార్డును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని మున్సిపల్ చైర్పర్సన్ నిరజబాల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ని 19వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకోన్న సమస్యలపై కౌన్సిలర్ జుట్టు పల్లి వెంకటేష్ మరియు వార్డు ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ నిరజబాల్ రెడ్డి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. వార్డుల అబివృద్దే లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ జుంటుపల్లి వేంకటేష్ మాట్లాడుతూ సుమారు 25 ఏళ్ళ లో తాండూర్ మున్సిపల్ చైర్మన్‌లు ఎందరో కొలువైనారు దిగిపోయారు. అందరిలో ఒక్కరంటే ఒక్కరు కుడా సీతారాం పేట్ 19 వార్డు వైపు కన్నేత్తి కూడా చూడ లేదన్నారు. ఎస్సీలా స్మశాన వాటికను కానీ హరిజనవాడ ను కానీ సందర్శించిన ధాకలలు లేవన్నారు.మున్సిపల్ చైర్పర్సన్ నిరజ బాల్ రెడ్డి తన వార్డును సందర్శించడం సంతోషకరమన్నారు.వార్డు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ,కౌన్సిలర్‌లు అధికారులు తదితరులు ఉన్నారు.



**దివంగత రొయ్యూరు జోగేశ్వర్ రావు మృతికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రొయ్యూరు శేషసాయి, ఆయన కుటుంబ సభ్యులకు విద్యానగర్‌లో సంతాపం తెలియజేశారు.**

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలి
- ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆర్బీఓఎల్ ఎండి బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణం వాల్మీనగర్ లో కొలువుదీరిన వాల్మీకీ ఓంకారేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం అంగరంగ వైభోగంగా జరిపించారు. ఈ వేడుకల సందర్భంగా ఆర్బీఓఎల్ ఎండీ సరళా శ్రీనివాస్ రెడ్డి హాజరై దేవాలయంలో వాల్మీకీ మహర్షికి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. భక్తి భావాన్ని ప్రతి ఒక్కరు పెంపొందించుకోవాలని అన్నారు. దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్థానిక నేతలు బుయ్యని సరళా రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి సభ్యులు, వాల్మీకీ సంఘం ప్రతినిధులు, నేతలు భరత్ రెడ్డి, సందీప్ రెడ్డి, మహిళలు, భక్తులు తదితరులు ఉన్నారు.

# సాగర్ గ్రామర్ హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ ప్రారంభం

**ఉప్పల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ భరత్ నగర్‌లోని సాగర్ గ్రామర్ హై స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి శనివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో దోహదపడతాయని అన్నారు. పుస్తకాల ద్వారా సంపాదించిన విజ్ఞానాన్ని ప్రాజెక్టుల రూపంలో ప్రదర్శించడం చిన్న విషయం కాదని, విద్యార్థుల ఆలోచనా శక్తి, పరిశీలనా సామర్థ్యం ప్రతి ప్రదర్శనలో స్పష్టంగా కనిపించిందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అత్యంత కీలకమని ఆమె అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మన దేశ భవిష్యత్తుకు మంచి సంకేతాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బాత్కిర్ ధన్సాగర్ స్వప్న, ప్రభాకర్ రెడ్డి, శివరాత్రి యాదగిరి, పాల్గొన్నారు.



# ఉప్పల్‌లో పైప్‌లైన్ పనులపై పది కాలనీ సంఘాల ఆందోళన

**డిప్యూటీ కమిషనర్ జి.రాజుకు ఫిర్యాదు**



**ఉప్పల్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న పైప్‌లైన్ పనులపై పది కాలనీ సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. గణేష్‌నగర్ నుంచి చిలకనగర్ వరకు ఉన్న ప్రధాన రహదారిపై జరుగుతున్న తవ్వకాలు ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొం టూ డిప్యూటీ కమిషనర్ జి.రాజుకు వినతిపత్రం సమర్పించాయి.కాలనీ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, చిన్నపాటి పనులకే విస్తృతంగా రహదారిని తవ్వడం వల్ల రాకపోకలకు అంతరా యం కలుగుతోందని తెలిపారు. ప్రతిరోజూ వాహ నదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతు న్నారని, స్కూల్ బస్సులు, అంబులెన్స్ వాహనాలు సైతం ఇరుక్కుపోతున్న పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా, నియమ నిబంధనలు పాటించకుండా తవ్వకాలు చేపట్టడం వల్ల భూగర్భంలో ఉన్న కేబుల్ లైన్లు, డ్రైనేజీ పైపులు దెబ్బతినే ప్రమాదం ఉందని నేతలు హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ లైన్లు దెబ్బతిని దుర్వాసన వ్యాపిస్తున్నట్లు వారు తెలిపారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని పేర్కొన్నా రు. పనులు చేపట్టే ముందు సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, అవసరానికి మించిన తవ్వకా లు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తవ్విన ప్రాంతాలను వెంటనే పూడ్చి, రహదారిని యథావిధిగా పునరుద్ధరిం చాలని కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా పనులు త్వరితగతిన, సక్రమంగా పూర్తి చేయాలని, సంబంధిత అధికారులను కట్టుదిట్టం గా పర్యవేక్షించాలని డిప్యూటీ కమిషనర్‌ను కోరుతూ కాలనీ సంఘాల ప్రతినిధులు తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

## హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**హయత్ నగర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగా ల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో, సైన్స్ ద్వారా సమాజంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇటువంటి వేడుకల ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అవేస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవ స్ఫూర్తికి అనుగుణంగా, సైన్స్ ఆవిష్కరణలను అన్వేషించడానికి యువ మనస్సులను ప్రేరేపించడం ఈ కార్యక్రమం లక్ష్యం. జాతీయ సైన్స్ దినోత్సవం 2026 థీమ్ సైన్స్‌లో మహిళ లు వికాసిత్ భారత్‌ను శక్తివంతం చేయడం, సైన్స్ డే సర్ సి వి రామన్ ప్రభావంలో రామన్ సహకారం, కాంతి వ్యాప్తి, సాంకేతికత అభ్యాసంలో చాలా ప్రభావం చూపుతుందని, విద్యావేత్తలను సుసంపన్నం చేస్తుందని, ప్రస్తుత రోజుల్లో నిమిషం నిమిషానికి నవీకరణలు, సైన్స్ లేకుండా మన సమాజం అభివృద్ధి చెందదు, రోజువారీ జీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యత జాతీయ అభివృద్ధిలో దాని పాత్రపై తన అంతర్దృష్టులను పంచుకున్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకు మించి పరిశోధన శాస్త్రీయ భావనలతో నిమగ్నమవ్వవలసిన అవసరాన్ని వారు నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సభ్యులు ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ మధు ధర్మ పురి, డాక్టర్ డి.బాల నరసింహ, డాక్టర్ వి.శేఖర్, బి.సుభాషిణి, కె. ఉమా రాణి, , బి.మమత, డాక్టర్ ఎ.దుర్గా ప్రసాద్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినం నిర్వహించిన అధికారులు

**ప్రాథమిక హక్కులపై వివక్ష విడాలి:ఉపతహసిల్దార్ భాస్కర్**




**జిల్లేడు చౌదరి గూడా (జనంసాక్షి) :** మండల పరిధి జిల్లేడు గ్రామంలో పౌర హక్కుల దినని నిర్వహించారు ఇందులో భాగంగా ఉప తహసీల్దార్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు పౌర హక్కులపై అవగాహనా కాలిగి ఉండాలని పేర్కొన్నారు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్స్ లో భాగంగాపౌరులంతా నడుచుకోవాలని తెలిపారు. ప్రాథమిక హక్కులపై వివక్షత చూపరాదని తెలిపారు. అదే విదంగా సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించొద్దని మనిషి జీవించడానికి పౌర హక్కులు చాలా ముఖ్యమైనవి అని జీవించే హక్కు తెలుసుకోవాలని తెలిపారు. కుల వివక్ష అంటరానితనాన్ని నిర్మూలించాలని అన్నికులాలు వర్గాల వారు సోదర భావంతో మెలగాలని పేర్కొన్నారు.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పరిధిలో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారంసైతం అన్నదాన కార్యక్రమాన్ని హుడా కాలనీ పరిధి ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం సమయంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో దాదాపుగా 2 వేల 9 వందలమంది పాల్గొని అన్న వితరణను స్వీకరించారు. ఫిబ్రవరి 28వ తేదీతో అన్న వితరణ కార్యక్రమం 173 కు చేరుకోవడం జరిగిందని ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అన్నార్తులు మాట్లాడుతూ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం ఎంతో అద్భుతంగా ఉందని, ప్రతి శనివారం కచ్చితంగా తమకు ఓ పూట పట్టణం లభిస్తుందన్న భరోసా గత 172 వారాలుగా లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆకలితో అన్నదాన కార్యక్రమానికి ఎంతమంది వచ్చినా కాదనకుండా అన్నవితరాలను చేపడుతున్న హెూప్ ఫౌండేషన్ ప్రతినిధులు, చైర్మన్ కొండా విజయ్ కుమార్ అందరి ఆశీస్సులతో ఇలాంటి అన్నదాన కార్యక్రమాన్ని మరింత ఘనంగా నిర్వహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడంపట్ల హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ కు వారు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కష్టాన్ని తెలుసుకునేదే స్వపరిపాలన దినోత్సవం



**జిల్లేడు చౌదరిగూడా (జనంసాక్షి)** :పాఠశాలలో విద్యార్థులు ప్రధానో పాధ్యా యులుగా, ఉపాధ్యాయు లుగా, ఇతర సిబ్బంది, గా బాధ్యత లు చేపట్టి పాఠశా లను నిర్వహించే ఒక ప్రత్యేకమైన రోజు నాయకత్వ లక్షణాలు, బాధ్యత క్రమశిక్షణ, పెంపొందిస్తుంది. ఇందులో భాగంగానే చౌదరిగుడా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాల దినోత్సవాన్ని నిర్వహించారు వారి ఉపాధ్యాయుల కష్టాన్ని విద్యార్థులు అర్థం చేసుకున్నారు రోజు తరగతి గదిలో ఉపాధ్యాయులు పాఠాలు ఎలా బోధించారు అదేవిధంగా విద్యార్థులు కూడా పాఠాలు బోధించి సృజనాత్మకతను నిరూపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎం ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఎంఈఓ కిరణ్ కుమార్ రెడ్డి, హెచ్ఎం నీలామోహన్ నాయక్, సర్పంచ్ బోడపాటి శ్వేత, ఉప సర్పంచ్ అజార్ హాలీ, ఉపాధ్యాయులు, శివ లింగమ్మ. జి మహేష్. చంద్ర నాయక్. మాలతి. హరిత. కవిత. చైర్మన్ జ్యోతి లు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్



**షాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** విద్యార్థుల్లో సృజనాత్మకత, పరిశోధన దృక్పథం, శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించేందుకే ఈ సైన్స్ ఫెయిర్ ఆవశ్యకత ఎంతో ఉంటుందని మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్, సర్దార్ నగర్ సర్పంచ్ కీర్తి అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులతో ఆవిష్కరణలు, విభిన్న అంశాలపై రూపొందిం చిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. అలాగే అన్యువల్ డే నిర్వహించి విద్యార్థులలోని నృత్య కలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయడం పాఠశాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత, ఉప సర్పంచ్ సురేష్, ఉపాధ్యాయులు కృష్ణ, శేఖర్ గౌడ్, అంజయ్య, కాజా పాషా, చంద్రయ్య, సింహాద్రి నాయుడు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో అంబేద్కర్ చౌరస్తా వద్ద టైలర్స్ డే సందర్భంగా ఇబ్రహీంపట్నంలోని మేరు కులస్తులు అంబేద్కర్ కి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంత రం టైలర్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సిఐ. మహేందర్ రెడ్డి, ఎస్ ఐ. చందర్ సింగ్, హాజరై మేరు కుల దైవం గురువు శంకర్ దాసమయ్యకు పూజా కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ. దర్జీల చేతుల్లో మన అందం మన ఆత్వవిశ్వాసం దాగి ఉందని వారి కష్టం పట్టుదల వల్లే మన దుస్తులు ప్రత్యేకం గా కనిపిస్తాయని రెడి మెంట్ దుస్తులు మార్కెట్లో వచ్చినప్పటినుండి దర్జీలకు పని లేకుండా పోయిందని వారి బ్రతుకులు దీనంగా మారాయని తెలిపారు. అలాగే మేరు బంధువులు మాట్లాడుతూ. బట్టలు కుట్టడం మా కులవృత్తి అయినప్పటికీ బ్రతుకులు ఇబ్బందిగా మారాయని బట్టలు కుట్టిపిచ్చుకోవడానికి ఎవరు రావట్లేదని పూర్వం టైలరింగ్ పనిచేసే వారికి అన్నం తినడానికి కూడా తీరిక ఉండేది కాదని దసరా పండుగ వస్తే రెండు నెలలు పనిలో నిమగ్నం అయ్యే వాళ్ళమని అలాగే పెళ్లిళ్లకు కూడా తీరిక ఉండేది కాదని ఇప్పుడు పండు గలు వచ్చిన పెళ్లిళ్లు వచ్చిన కుట్టడానికి చేతినిండా పనిలేక దర్జీలు కుటుంబాన్ని పోషించుకోవడానికి కూడా భారంగా ఉందని 50 ఏళ్లు దాటితే కంటిచూపు కోల్పోవడం నడుము నొప్పులు కాళ్ల నొప్పులు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నామని ప్రభుత్వం దర్జీ లను గుర్తించి అసరా పథకాలు అమలు చేయాలని 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్లు ఇవ్వాలని తెలిపారు. అలాగే దర్జీ కులస్తులందరికీ టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిఐ. మహేందర్ రెడ్డి, ఎస్ఐ.చందర్ సింగ్, జి విఠలయ్య, టి.శంకరయ్య, ఆర్. కుమార్, ఎం.బసప్ప, ఆర్.సురేష్, పి.నాగరాజు, జి. అశోక్, ఎం. నాగేశ్వర్, కె. వెంకటేష్, టి.అనిల్, జి.శ్రీధర్, జి.వెంకటేష్, పి. నరేందర్, ఎం. వరుణ్, టైలర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ముదిరాజు భవన పూజలో పాల్గొన్న కొలన్ హనుమంత రెడ్డి

**నిజాంపేట్ (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాగిల్లాపూర్ గ్రామ పరిధిలో కమిటీ సభ్యులు శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన ముదిరాజ్ భవనం పూజా కార్యక్రమంలో, కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముదిరాజ్ కమిటీకి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు నాణ్యమైన, ఆహారాన్ని అందించాలి

## తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**హయత్ నగర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఆనంద్, శారద, భారతి, జ్యోతి లు రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్, హయత్‌నగర్ మండలాల్లో క్షేత్ర పర్యటన నిర్వహించారు. నేషనల్ ఫుడ్ సెక్యూరిటి పథకం అమలులో ఉన్న పథకాలపై పరిశీలన చేసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆహార భద్రతా చట్టం పకడ్బందీగా అమలు చెయ్యాలని, ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని అని అన్నారు. పేదల సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని వారు సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, బరువు తక్కువ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం తప్పనిసరిగా ఇవ్వాలని వారు ఆదేశించారు. స్టాక్, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు, ఈ-పోస్ లావాదేవీలను పరిశీలించి, బియ్యం సకాలంలో అందుతున్నాయా అనే అంశంపై వివరాలు తెలుసుకున్నారు. ఐసిడిఎస్, పీఎం పోషణ పథకాల అమలు, ప్రసూతి ప్రయోజన పథకం, ఎన్‌ఎఫ్‌ఎస్ఏ కింద అర్హ కుటుంబాల గుర్తింపు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, సామాజిక తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, గోదాముల పరిస్థితి ంశాలపై చర్చించారు. నాణ్యమైన ఆహార ధాన్యాలు పారదర్శకంగా, సకాలంలో లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో విద్యాధికారికి సన్మానం



**మర్పల్లి ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి అశోక్ కు పిఆర్‌టియుటిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా శనివారం సన్మానించడం. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడతా బడుల బలోపేతం చేసి బడుగు బలహీన వర్గాల పిల్లలకు అండగా నిలుద్దాం అని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పిఆర్టియు సంఘం అధ్యక్షులు ప్రేమ్ కుమార్ గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి నీలకంఠం, మహిళా ఉపాధ్యక్షురాలు స్వరూప, భూచన్ పల్లి ప్రధానోపాధ్యాయులు సిద్దేశ్వర, పట్లూరు ప్రధానోపాధ్యాయులు దేవ వ్రత, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అలీ మొద్దీన్, లక్ష్మయ్య, కిష్టయ్య కేదార్నాథ్, వెంకట్ సార్, పండరి, రాజేశ్వర్, విజయకుమార్, పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం




**చేవెళ్ల, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ప్రయోగాల ద్వారా నేర్చుకున్న విజ్ఞానం జీవితానికి మార్గదర్శకం అవుతుందిని వైస్ ప్రిన్సిపాల్ డా.ఎం.ఏ.మాలిక్ తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శన ఆకట్టుకుంది. ఫిజిక్స్ విభాగం ఆప్టికల్ బెంచ్, విద్యుత్ వలయాల పనితీరును చూపగా, కెమిస్ట్రీ విభాగం ఆమ్ల-క్షార చర్యలు, టిట్రేషన్ విధానాలను వివరించింది. బోటనీ విభాగం సూక్ష్మదర్శిని ద్వారా మొక్కల నిర్మాణాన్ని పరిచయం చేయగా, జూలజీ విభాగం జంతు అవయవ నమూనాలు, పరిణామ చార్టులతో అవగాహన కల్పించింది. విద్యార్థులు పరికరాల వినియోగాన్ని సందర్శకులకు వివరించి శాస్త్రీయ ఆలోచనకు ప్రోత్సాహం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా.ఎన్.తులసి, ఎల్. విష్ణుప్రియా, డా.రఫియా సుల్తానా, డా.రవిబాబు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో దృఢత్వం

## షాబాద్ మాజీ జెడ్పిటిసి సభ్యులు పట్నం అవినాష్ రెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** క్రీడలతో దృఢత్వం ఏర్పడుతుంది అని షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. వారం రోజులపాటు నుండి పట్నం రాజేందర్ రెడ్డి మినీ స్టేడియంలో నిర్వహిస్తున్న పట్నం రాజేందర్ రెడ్డి క్రికెట్ స్మారక టోర్నమెంట్ లో భాగంగా శనివారం వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... క్రీడాకారులు చాలా చురుగ్గా పాల్గొన్నారని వారు విజయాలు సాధించే దిశగా నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. గెలుపొందిన విజేతలకు నగదు తో పాటు షీల్డ్ అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, ఆర్గనైజర్ రమేష్ యాదవ్, వార్డు సభ్యులు ముఖరం ఖాన్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేందర్ రెడ్డి, గోపాల్ నాయక్, సుదర్శన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదానం మహా పుణ్య కార్యం

## ఎక్సైజ్ సూపరింటెండెంట్ భీమిరెడ్డి , అనురాధ ముకుంద రెడ్డి



**శామీర్ పేట్, ఫిబ్రవరి 28, (జనంసాక్షి):** అన్నదానం మహా పుణ్య కార్యమణి మల్కాజిగిరి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి అన్నారు. శనివారం ఉద్దమర్రి పరిధిలోని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో భీమిరెడ్డి అనురాధ ముకుంద రెడ్డి దంపతులు వారి కుమార్తె గౌతమి ప్రియా జన్మదినం సందర్బంగా శనివారం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. దాతలను ఆలయ చైర్మన్ ఆడెపు ఉమామహేశ్వరీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, నాయకులు పెద్దిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్ల ప్రభాకర్ రెడ్డి, శ్రవణ్ కుమార్, వెంకటగిరి ప్రసాద్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లిక్కర్ కేసులో క్లీన్ చిట్

# ఆప్ శ్రేణుల్లో ఆనందోత్సాహం

**ఉప్పల్ (జనంసాక్షి):** ఢిల్లీ మద్యం విధానానికి సంబంధించిన లిక్కర్ కేసులో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనిష్ సిసోడియాతో పాటు మరో 23 మందికి న్యాయస్థానం క్లీన్ చిట్ ఇవ్వడంతో ఆమ్ ఆద్మీ పార్టీ శ్రేణుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న నాయకులకు న్యాయస్థానం అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో పార్టీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా సంబరాలు నిర్వహించారు. నిజం గెలిచిందని పేర్కొంటూ కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. రాజకీయ వేధింపుల నేపథ్యంలో ఎదురైన ఈ కేసులో న్యాయం జరిగిందని పార్టీ నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో చట్టపరమైన పోరాటానికి ఇది విజయమని పేర్కొన్నారు. ఉప్పల్ ప్రాంతంలో ఆమ్ ఆద్మీ పార్టీ ఎక్స్ కన్వీనర్ బంజపల్లి సుధారాణి ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రత్యేకంగా సమావేశమై సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ నాయకత్వంపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగిందన్నారు. కేసులో క్లీన్ చిట్ రావడం వల్ల కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని తెలిపారు. కార్యక్రమంలో మహిళా నాయకులు, యువజన విభాగం సభ్యులు, స్థానిక కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నినాదాలతో ప్రాంతం మార్మోగింది. పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు.



# రంజాన్ మాసం సమానత్వం, సేవా భావం, త్యాగానికి ప్రతీక

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- మొగిలిగిద్ద గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**ఫరూఖ్ నగర్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఫరూఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి మహేష్ ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రంజాన్ మాసం సమానత్వం, సేవా భావం, త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. గతంలో తమ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమాన ప్రాధాన్యం కల్పించామని, మైనార్టీల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేసి వారి ఆర్థిక, సామాజిక స్థితిని బలోపేతం చేశామని గుర్తు చేశారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన అంజయ్య యాదవ్, సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత బలపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సర్పంచులు బుగ్గ కృష్ణ, కృష్ణవేణి నరేందర్, నాయకులు రాజారామేశ్వర్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు , ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

## ప్యానల్ న్యాయవాదులు జిలాని, వెంకటేశ్వర్లు



**తాండూరు (జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ప్యానల్ న్యాయవాదులు జిలాని, వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం తాండూ ర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును పట్టణంలోని 19వ వార్డు సీతారాంపేట్ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ప్యానల్ న్యాయవాదులు జిలాని, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాల నియంత్రణ ఉంటుందని తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చనికావేశం లో హత్యలు గొడవలు ఆడవాళ్ళ పైన అగిత్యాలు జరుగుతున్నాయని తప్పు చేసేవారు ఎంతటివారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు. చట్టం ముందు అం దరూ సమానులేనని తెలిపారు. పోక్సో యాక్ట్ విద్య హక్కు చట్టం బాల్య వివా హాలపై అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో 19 వ వార్డ్ కౌన్సిలర్ జుంటుపల్లి వెంకట్ కోర్ట్ సిబ్బంది ప్రేమ్ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## కాప్రా డివిజన్ గాంధీనగర్లో రూ.50 లక్షల నిధులతో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు ప్రారంభం



**కాప్రా, (జనంసాక్షి) :** కాప్రా డివిజన్ గాంధీనగర్లో రూ50 లక్షల నిధులతో ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు శనివారం తాజా మాజీ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి భూ పూజ నిర్వహించారు. గాంధీనగర్ వాసులు ఎప్పుడూ తనను తమ కుటుంబ సభ్యులుగా పరిగనిస్తారని, గాంధీనగర్ కుటుంబ సభ్యునిగా ఈరోజు ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కాప్రా డివిజన్‌ను అభివృద్ధి దిశగా నడపడానికి తాను నిరంతరం సేవకునిగా కృషి చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. డివిజన్లో పేద, వెనుకబడిన, దిగువ మధ్యతరగతి ప్రజలు అధికంగా నివసించే వాడలను తాను అభివృద్ధే లక్ష్యంగా పని చేశానన్నారు. తన సేవా తత్పరత వ్యక్తిత్వము మరియు కాప్రా డివిజన్ ప్రజల ఆశీస్సులే తనకు రెండు పర్యాయాలు కార్పొరేటర్గా సేవ చేసే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ మహేష్ , గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి సత్యనారాయణ. కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగ శేష మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , మాజీ డైరెక్టర్, కొబ్బనూరి నాగరాజు , లోక్సత్తా రాష్ట్ర నాయకులు శ్రీ బి శివరామకృష్ణ,సిపిఎం నాయకులు శ కురునెల్లి వెంకటే , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, శ్రీధర్ రెడ్డి,జి సత్యనారాయణ,తన్నీరు శ్రీహరి,తోటకూర శ్రీకాంత్,రిజ్వాన్ ఖాన్,సత్తిరెడ్డి,కె రాజు,డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్, మనోజ్ కుమార్, దయాకర్, విజయ్, కన్నా తదితరులు, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ఎన్ మహేష్, బి.మోహన్ గాంధీ నగర్ వాసులు , ఎన్.దశరథ్, జి.బాలయ్య, జి సత్తయ్య, ఎన్ పద్మారావు, జి నరసింహ, బి నరసింగరావు, రామకృష్ణ, జి సుధాకర్, ఎన్ యాదయ్య, జి రాజు, యం ప్రసాద్, జి కృష్ణ, బి సాయి కృష్ణ, జి సత్యనారాయణ, బి రాకేష్, ఎన్ బాలకృష్ణ, జి.కార్తీక్, డి లక్ష్మీనారాయణ, అనిల్, ఎన్ మహేష్, అరుణ్ పాల్గొన్నారు.



## అప్పర్‌పల్లిలో సివిల్ రైట్స్ డే నిర్వహణ

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** సివిల్ హక్కుల పరిరక్షణ, రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కులు, సామాజిక న్యాయం చట్టాల అమలుపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ అప్పర్‌పల్లిలో సివిల్ రైట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సివిల్ హక్కులు ప్రతి పౌరుని మౌలిక హక్కులని, వివక్షకు తావు లేకుండా సమాజం ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మురళి (నాయబ్ తహసీల్దార్), రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సారిత, సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ భాను ప్రకాశ్, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ అర్షద్, జిహెచ్ఎంసీ విభాగానికి చెందిన శ్రీశైలం తదితర అధికారులు పాల్గొన్నారు. వారు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకుని వినియోగించుకోవాలని, ఎవరైనా హక్కుల ఉల్లంఘనకు గురైతే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలని సూచించారు. అలాగే అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు సన్నా జగన్, ప్రధాన కార్యదర్శి పలుగుచెరువు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాలుగుచెరువు మహేష్, అనుముల జాన్ పాల్, పెంజర్ల మోహన్, ఆర్‌జెఎన్ఆర్ నవజ్యోతి యువజన సంఘం అధ్యక్షుడు మంగళారం శ్రీనివాస్, యాదయ్య, వెంకటేష్, మహేందర్, విశాల్, బంటి, సుభాష్, కిరణ్, రాజు, సాయి, శ్రీనివాస్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ నారాయణ పాఠశాలలో సైన్స్ ఎక్స్ పో హాజరైన

### సబ్ ఇన్స్‌పెక్టర్స్ కృష్ణ, లక్ష్మీనారాయణ



**హయత్ నగర్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** హయత్ నగర్ లోని నారాయణ పాఠశాలలో విద్యాసంస్థల ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్ పో కార్యక్రమానికి హయత్ నగర్ సబ్ ఇన్స్‌పెక్టర్స్ కృష్ణ, లక్ష్మీనారాయణలు ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను చంద్రయాన్ మోడల్ చాలా మందిని ఆకట్టుకున్నాయని వారు అన్నారు. రాబోయే తరానికి బావి భారత పౌరులుగా మీరు మన భారత దేశానికి సేవలు అందించాలని వారికి సూచించారు. రక్త పరీక్షలు, ఆధునిక వ్యవసాయం, ఆధునిక టెక్నాలజీతో ఫైర్ ఆర్పడము ,భూకంపం నుంచి ఎలా కాపాడుకోవాలో తెలియజేస్తూ ఇంకా చాలా నమూనాలతో పిల్లలు అందరిని ఆశ్చర్యపరిచారు. వారు విద్యార్థుల ప్రతిభను చూసి మెచ్చుకున్నారు, ప్రతి ఒక్కరూ ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభను కనపర్చాలని వారు సూచించారు. నారాయణ స్కూల్ విద్యాసంస్థలు పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి వారిని ప్రతిభను గుర్తిస్తున్నందుకు విద్య సంస్థల యాజమాన్యానికి వారు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణ విద్యా సంస్థల జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, ప్రిన్సిపల్స్ లావణ్య, మానస, పిఆర్ఓ చంద్రశేఖర్ గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**కాప్రా, ఫిబ్రవరి 28 (జనంసాక్షి) :** ఉప్పల్ నియోజకవర్గ మేరు సంఘం ఆధ్వర్యంలో శనివారం ఎస్ బి కాలనీలో డైమండ్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ప్రభుత్వం అందజేసే కుట్టు మిషన్లను మేల్ కులస్తులకు అందజేయాలని స్కూల్ యూనిఫార్మ్స్ ఆర్డర్లు కూడా మీరు కులస్తులకే ఇవ్వాలని ఉప్పల్ నీరు సంఘం అధ్యక్షుడు సింగు విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో మెరిసింది నాయకులు కే శ్రీనివాస్ రుద్రంగి కరుణాకర్ రాపర్తి సాయినాథ్ కర్నే మల్లేష్ మాడిశెట్టి దీపక్ తదితరులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### తులే కలాన్ గ్రామ సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, (జనంసాక్షి):** ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో తులే కలాన్ గ్రామంలో సర్పంచ్ సామ అశ్విని రవీందర్ రెడ్డి అధ్యర్యంలో సైబర్ నేరాలు, బ్యాంకింగ్ సదుపాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ మోసాలు, ఃడిజిటల్ అరెస్ట్ః వంటి కొత్త తరహా సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని లింకులు క్లిక్ చేయవద్దని, బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ చెప్పవద్దని కోరారు ఎక్కడైనా మోసాలకు పాల్పడితే 1930 కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. బ్యాంకులో రూ.20 చెల్లించి 18సంవత్సరాల నుంచి 70 ఏండ్ల వారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు యాక్సిడెంట్లో చనిపోతే నామినికి రూ.2లక్షలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. 18సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు వయసు వారు రూ.436 చెల్లించి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకానికి దర ఖాస్తు చేసుకుంటే అనారోగ్యానికి గురైనప్పుడు రూ.2లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. .ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేష్ , ఉపసర్పంచ్ దయ్యాల జగదీష్ , వార్డు సభ్యులు అచ్చన మౌనిక , బోడ కృష్ణకుమారి , హనుమండ్ల ఆంజనేయులు , విద్యా కమిటీ అధ్యక్షురాలు దాచపల్లి కమలమ్మ , ఫీల్డ్ అసిస్టెంట్ జక్కుల యమున , విలేజ్ బుక్ కీపర్లు దయ్యాల భాగ్యమ్మ , బాకారం మంజుల , మహిళా సంఘం అధ్యక్షురాలు లచ్చగారి మమత , గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష ప్రశాంతంగా నిర్వహణ

**మేడ్చల్ ఉమల్కాజ్గిరి జిల్లా, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా శనివారం నిర్వహించిన ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్ష మేడ్చల్ఉమల్కాజ్గిరి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగిందని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కిషన్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు మొత్తం 65,497 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 64,566 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని పేర్కొన్నారు. 931 మంది విద్యార్థులు గైరుహాజరైనట్లు వెల్లడించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ ఘటనలు నమోదు కాలేదని, అన్ని కేంద్రాల్లో పరీక్షలు సజావుగా , ప్రశాంతంగా నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**యాచారం, ఫిబ్రవరి 28 (జనంసాక్షి):** అనారోగ్య బాధితులంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ అన్నారు. మేడిపల్లి నక్కర్తకు చెందిన మోటె శ్రీను అనారోగ్యంతో ఉంటూ వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో శ్రీనుకు రూ. 2 లక్షల 50 వేలు ఎల్వోసి మంజూరు అయ్యింది. మంజూరైన ఎల్ఓసిని సర్పంచ్, ఉప సర్పంచ్ దెంది మధుకర్ రెడ్డి, వార్డు సభ్యులు, మాజీ ఎంపీటీసీ మోటె శ్రీశైలంతో కలిసి శ్రీను కుటుంబీకులకు అందజేశారు. నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ భరోసాగా నిలుస్తోందన్నారు. పేదల ఆరోగ్య భద్రతే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం అన్నారు. అర్హులైన వారంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బీరప్ప, బన్ని జంగయ్య, సంగం మల్లేష్ బేత జంగయ్య జాల మహేష్ బూర కుమార్ పాల్గొన్నారు.

## నాకు.... ప్రాణహాని.... రక్షణ కల్పించండి

- బీఆర్ఎస్, ఎంఐఎం నేతల నుంచి ప్రాణహాని
- రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు
- బషీర్ మీయా తాండా మాజీ సర్పంచ్ మిత్రునాయక్



**తాండూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి):** నాకు ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని యాలాల మండలం బషీర్‌మీయా తాండా మాజీ సర్పంచ్ మిత్రునాయక్ కోరారు. శనివారం యాలాల పోలీసులకు ఆయన తనకు బీఆర్ఎస్ పార్టీ నేతలు, ఎంఐఎం నేత నుంచి రక్షణ కల్పించాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మిత్రునాయక్ మాట్లాడుతూ తాండూరు పట్టణంలో నిర్మిస్తున్న చిలుక వాగు నిర్మాణంలో ఏర్పడ్డ కబ్జాలపై ఆరోపణలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో ఎంఐఎం నేత హాదిపై ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన డా.సంపత్ కుమార్, పట్లోళ్ల నర్సింలు దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆధారాలతో ప్రజల దృష్టికి తెచ్చినట్లు చెప్పుకొచ్చారు. ఈ కారణంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు, ఎంఐఎం నేత తనను చంపాలని చూస్తున్నారని పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి నుంచి తనకు, తన కుటుంబానికి రక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు ద్వారా కోరారు. తనకు జరగరానిది జరిగితే వారిదే బాధ్యత అని అన్నారు.

# దోమల నివారణ కోసం స్ప్రే పిచికారి

## 24వ వార్డు కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణారెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 28(జనంసాక్షి):** వార్డు ప్రజల శ్రేయస్సుకోసం దోమల నియంత్రణ అరికట్టేందుకు స్ప్రే ఉపయోగించినట్లు 24వ వార్డు కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలో ని 24వ వార్డులో దోమల తీవ్రతరం అయ్యాయని వార్డు ప్రజలు కౌన్సిలర్ దృష్టికి తీసుకు వచ్చారు దీంతో వెంటనే స్పందించిన వార్డు కౌన్సిలర్ మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది సహాయంతో దోమల నివారణ కోసం స్ప్రేను పిచికారి చేశారు. ఈ సందర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ పోలీసు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ వార్డు ప్రజల శ్రేయస్సు కోసం దోమల పిచికారి స్ప్రేను ఉపయోగించినట్లు వెల్లడించారు. వేసవి ఉక్కపోతను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్వయంగా వార్డ్ కౌన్సిలర్ దోమల నివారణ కోసం స్ప్రే పిచికారి చేయడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజల సమస్యలు తీర్చేందుకే ముందుకొస్తున్న

- చిలుకూరు 20, 21 వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తా
- కౌన్సిలర్ గౌర అనసూయ
- ప్రమాదాలు జరగకుండా ట్రాన్స్‌ఫారంకు జాలి ఏర్పాటు



**మొయినాబాద్, (జనంసాక్షి):** చిలుకూరు మున్సిపల్ వార్డులో సమస్యలను దశలవారీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానని చిలుకూరు మునిసిపల్ 20. 21 వార్డుల కౌన్సిలర్ గౌర అనసూయ అన్నారు. శనివారము మున్సిపల్ పరిధిలోని చిలుకూరు గ్రామంలో ప్రజలు గెలిపించినందుకు తన కృషితో ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా లోవేల్టేజ్ సమస్యను తీర్చేందుకు శాయ శక్తుల కృషి చేస్తూ నట్లు తెలిపారు. ట్రాన్స్‌ఫారం కు ప్రజలకు ట్రాన్స్‌ఫారం చుట్టూ జాలిఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో చిలుకూరు 20, 21 వార్డులలో ప్రజలకు ఇచ్చిన ఎన్నికల ప్రచారంలో వాగ్దానాన్ని దశలవారీగా కృషి చేసేందుకు ముందుకొస్తున్నానని తెలిపారు చిలుకూరు వార్డులను అభివృద్ధి చేసేందుకు ప్రజలతో కలిసి అన్ని రంగాలలో కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు చెప్పారు ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల వారిగా కృషి చేస్తానని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించేందుకు ముందు ఉంటానని పేర్కొన్నారు ప్రజలే నాకు ముఖ్య నాయకులని నన్ను నమ్మి గెలిపించి మొయినాబాద్ మున్సిపల్ లోని చిలుకూరు వార్డు సభ్యుడుగా గెలిపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌర యాదగిరి. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవీన ఆదర్శ పాఠశాలలో సైన్స్ డే వేడుకలు



**కొడంగల్ (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు సివి.రామన్. ఎఫెక్ట్ దినాన్ని పురస్కరించుకొని. జాతీయ సైన్స్ డే నిర్వహించారు.. జాతీయ సైన్స్ డే పురస్కరించుకొని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు, చార్ట్స్, ఎక్స్‌పెరిమెంట్స్, సొంతగా తయారు చేసుకుని.. సైన్స్ ఫేర్ లో పాల్గొని వివిధ రకాల సైన్స్ ప్రాజెక్ట్, చార్ట్స్ గురించి చక్కగా ఉపాధ్యాయ బృందానికి విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు.. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి వెంకటయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ రాములు ,స్కూల్ ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష ఉపాధ్యాయుల బృందం విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అవకాశం కల్పిస్తే అద్భుతాలను సృష్టించరా : రీజనల్ ఇన్చార్జి హరికృష్ణ



**శేరిలింగంపల్లి, (జనంసాక్షి) :** విద్యార్థులలో అద్భుతమైన సూచనాత్మకత దాగి ఉంటుందని, వారికి సరైన అవకాశాలు కల్పిస్తే అద్భుతాలను సృష్టించడం పెద్ద విషయమేమీ కాదని శ్రీ చైతన్య పాఠశాల రీజనల్ ఇంచార్జి హరికృష్ణ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ వాణిప్రసాద్ తో కలిసి హరికృష్ణ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులు ప్రదర్శించిన విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాలను రీజినల్ ఇన్చార్జ్ హరికృష్ణ ఎంతో ఆసక్తితో గమనించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అభివృద్ధి లో విద్యార్థులు ఎంతో సృజనాత్మకతను కలిగి ఉంటారని, వేగంగా ఆలోచిస్తుంటారని, అలాంటి వారికి అవకాశం లభిస్తే తప్పకుండా అద్భుతాలు చేసి చూపిస్తారని అన్నారు. నేటి తరం విద్యార్థులు అనునిత్యం కొత్తదనం కోసం పరితపించే నూతన శాస్త్రవేత్తలని, వారికి తగిన స్వేచ్ఛను ఇవ్వగలిగినప్పుడు ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో ఆశ్చర్యమేమీ లేదని హరికృష్ణ అన్నారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భారత శాస్త్రవేత్త సర్ సివి రామన్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇలాంటి కార్యక్రమాలను పాఠశాల ల్లో నిర్వహించడం వలన విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. సైన్స్ డే రోజున ఆయా తరగతుల విద్యార్థులు తయారుచేసి వివిధ ప్రాజెక్టులు, సహజ సిద్ధమైన శాస్త్ర సాంకేతిక నమూనాలు ఇతర విద్యార్థులలో పోటీ తత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించడానికి ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. నేటి బాలలే సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని కొత్త కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టడం ద్వారా రేపటి సైంటిస్టులుగా ఎదగడానికి ఆస్కారం ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ కె. వాణి ప్రసాద్ వివరించారు. ప్రతీ సంవత్సరం నిర్వహించే ఇలాంటి కార్యక్రమాలలో విద్యార్థులందరూ చురుకుగా పాల్గొని తమ ప్రతిభకు సాన పెట్టుకోవడం, నూతన ఉత్సాహాన్ని కనబరచడం అభినందనీయమని, రాబోయే కాలంలో విద్యార్థులు గొప్ప సైంటిస్టులుగా ఎదగాల్సిన అవసరం ఉందని వారు ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. తమ పాఠశాలలో బోధనతోపాటు, విద్యార్థుల ఆలోచనలకు అనుగుణంగా వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు ప్రత్యేక కార్యచరణను రూపొందించుకొని వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. శ్రీ చైతన్య పాఠశాల అంటేనే ఓవైపు బోధన, ఇంకోవైపు పోటీ తత్వం, మరోవైపు సృజనాత్మకతకు నిదర్శనమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ టీం రాజేష్, ప్రైమరీ స్కూల్ ఇన్చార్జి మాధవి, సైన్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో అక్షర హై స్కూల్ విద్యార్థుల ప్రతిభకు ప్రత్యేక పురస్కారం

## విజ్ఞాన్ వైభవ్ 2.0 సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో మెరిసిన తాండూరు విద్యార్థులు




**తాండూరు (జనంసాక్షి):** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా క్రైట్ పౌండేషన్ ఆధ్వర్యంలో, భారతదేశంలోని ప్రముఖ శాస్త్రీయ సంస్థలు ఇస్రో ,డిఆర్ డిఓ,సంయుక్తంగా నిర్వహించిన విజ్ఞాన్ వైభవ్ 2.0 ఉ ఇండియన్ లెవల్ సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో అతి ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు దేశంలోని పలు రాష్ట్రల నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇస్రో వ్యోమగామి, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంను సందర్శించిన తొలి భారతీయుడు శుభాంశు శుక్లా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. అతిథిగా డిఆరడిఓ మాజీ చైర్మన్ డా.జి.సతీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి సైన్స్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో వికార్‌బాద్ జిల్లా తరపున అక్షర హై స్కూల్, తాండూరు కు చెందిన 10వ తరగతి విద్యార్థినులు కుమారి ఆదితి మరియుకుమారి సంజనా వైష్ణవ్ పాల్గొన్నారు. వారు మొబైల్ మైక్రోస్కోప్‌అనే వినూత్న శాస్త్రీయ ప్రాజెక్టును ప్రదర్శించారు. తక్కువ ఖర్చుతో, సులభంగా అందుబాటులో ఉండే వస్తువులతో సూక్ష్మజీవులను పరిశీలించగలిగే విధంగా రూపొందించిన ఈ ప్రాజెక్ట్ న్యాయనిర్ణేతల ప్రశంసలను అందుకుంది. గ్రామీణ , ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలను సులభతరం చేసే ఆలోచనగా దీనిని ప్రశంసించారు. ఈ ప్రాజెక్టుకు ఇస్రో లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ప్రస్తుత డైరెక్టర్, స్పేస్ సైంటిస్ట్ డా. ప్రకాష్ చౌహాన్ ప్రత్యేక పురస్కారం ప్రదానం చేశారు. దేశ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీలో ప్రత్యేక అవార్డు అందుకోవడం తాండూరు పట్టణానికి, వికార్‌బాద్ జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. ఈ ప్రాజెక్టుకు మార్గదర్శకులుగా రవి కుమార్ ,శ్రీకాంత్ కులకర్ణి విద్యార్థులకు సాంకేతిక మార్గనిర్దేశం అందించారు. ఈ సందర్భంగా అక్షర హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా మనోభావం, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించడం మా పాఠశాల లక్ష్యం. మా విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం మా పాఠశాలకు గర్వకారణం. భవిష్యత్తులో మరింత పెద్ద వేదికలపై అక్షర విద్యార్థులు ప్రతిభ చాటుతారని ఆశిస్తున్నాము అని తెలిపారు. పాఠశాల యాజమాన్యం ప్రవీణ్, యూనుస్, రవీందర్, శోభరణి, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థుల విజయంపై ఆనందం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ విజయంతో అక్షర హై స్కూల్ శాస్త్రీయ రంగంలో మరో మైలురాయిని సాధించింది.

# జేకేఎమ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

- పదవ తరగతి పాఠశాల విద్యార్థులకు చెక్కులు పంపిణీ
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న నవాబుపేట్ సర్పంచ్
- గాజుల గూడెం సర్పంచ్ నరసింహ రెడ్డి



**నవాబు పెట్ ఫిబ్రవరి 28(జనంసాక్షి):** మండల పరిధిలోని. నవపేట్ పాఠశాలలో జె కె ఎమ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది దీనికి ముఖ్య అతిథిగా నవాపేట్ సర్పంచ్ గాజులగూడెం సర్పంచ్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయిలో కష్టపడి చదువుకోని మంచి ఉద్యోగాలు సాధించి కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అదేవిధంగా పాఠశాలలు ప్రతి పేద విద్యార్థికి జేకే ఎం ఆర్ ఫౌండేషన్ తరపున ఇస్తున్నటువంటి చెక్కులకు ఎంతో ఆదరణ ఉంటుందని ఆయన అన్నారు. ఇలాంటి మంచి పనులు చేస్తున్న ప్రతి ఒక్కరికి హాట్సాఫ్ అని ఆయన పేర్కొన్నారు జిల్లాలోని వివిధ మండలాలలోని ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో పదవ తరగతి విద్యార్థులకు మొదటి స్థానంలో పాసైన విద్యార్థులకు ప్రతి పాఠశాల గ్రామపంచాయతీలకు 2500 రూపాయల చెక్ రూపంలో ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా గత పది సంవత్సరాలుగా జిల్లాలోని ప్రతి పాఠశాలలో ప్రతి పేద విద్యార్థికి ఈ యొక్క చెక్కుతో ఎంతో సహాయ సహకారాలు అందించడంలో జెకె ఎం ఆర్ ఫౌండేషన్ ముందుంటుందని పేర్కొన్నారు .అదేవిధంగా గత పది సంవత్సరాలుగా కొన్ని పాఠశాలలో వాటర్ ప్లాంట్లు,టేబుల్స్ బెంచీలు, బోర్, షూ లు, టై, బెల్టు,లాంటివి ఎన్నో కార్యక్రమాలు చేసి పాఠశాలను అభివృద్ధి పనులు నడిపించడంలో జెకె ఎం ఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని అన్నారు సర్పంచ్ చేతుల మీదుగా ఎర్రవల్లి గ్రామానికి చెందిన దివ్యకు చెక్కున అందించడం జరిగిందని కస్తూరిబా పాఠశాల లోని స్పెషల్ ఆఫీసర్ శ్రీలత చేతుల నుండి విద్యార్థికి చెక్కును ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండల అధికారి ఎంఈఓ అబ్దుల్ రహమాన్, కస్తూర్బా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శ్రీలత,ప్రధానోపాధ్యాయులు,మల్లేశం ఉప సర్పంచ్ లక్ష్మి శ్రీశైలం , వీరితోపాటు స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సౌందర్య రాజన్ భక్తులు జనాల మధ్య అంత్యక్రియలు

- ఆయా పార్టీల నాయకులు ప్రముఖులు సంతాపం
- నివాళులర్పించిన మాజీ హోంమంత్రి సబిత
- ఇంద్రారెడ్డి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి





మొయినాబాద్, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు దేవాలయ అభివృద్ధి చేసిన ప్రముఖ వ్యక్తి సౌందర్య రాజన్ అంత్యక్రియలు వేలాది మంది నాయకులు భక్తుల మధ్య అంత్యక్రియలు శనివారం మధ్యాహ్నం కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు ప్రొఫెసర్ సౌందర్య రాజన్ శుక్రవారం సాయంత్రం మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలను వారి కుటుంబ సభ్యులు శనివారం మంత్రోచ్చారణాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరు గ్రామం తోపాటు దేవుని వెంకటా పూర్ బాలాజీ టెంపుల్ ఆవరణలో భక్తులందరూ దుఖ సముద్రంలో మునిగిపో యారు. ప్రముఖులు మాజీ హోం మంత్రి సబిత ఇంద్రారెడ్డి తోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి, కొంపల్లిఅనంతరెడ్డి, మొయినాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గరువు రాజు, ముదిరాజ్ విశ్వకర్మ మండల సీనియర్ గౌరవ అధ్యక్షుడు వడ్ల నరసింహ చారి, ప్రస్తుత అధ్యక్షులు రాంపల్లి సంతోష్ కుమార్, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు బైకని చెన్నయ్య యాదవ్, గుణుగుర్తి చిన్న అలియాస్ మున్నా దర్శన్, మాజీ సర్పంచ్ పురాణ వీరభద్రస్వామి, సిద్ధాంతి నరసింహ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ చదువు శ్రీలత రామ్ చందర్ ముదిరాజ్, కౌన్సిలర్ గౌర అనసూయ, కౌన్సిలర్ గనుగుర్తి శిరీష కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ గునుగుర్తి నక్షత్ర, జీవన్, మాజీ సర్పంచ్ సరూప ఆంధ్రు, హిమాయత్ నగర్ నాయకులు ముదిగొండ మహేందర్ యాదవ్, బిస నరసింహ ముదిరాజ్, గౌర యాదగిరిల తోపాటు జంట నగరాల నుంచి వివిధ జిల్లాల నుంచి ఆయా ప్రాంతాల నుంచి ఆయా రాష్ట్రల నుంచి అభిమానులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రాంగణం ప్రజలతో కిక్కిరిసి పోయింది. దీంతో మొయినాబాద్ పోలీసులు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రజలకు అన్ని ఏర్పాట్లు నిర్వహించడంతో చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సౌందర్య రాజ్యం అంత్యక్రియలు సజావుగా ముగిశాయి.

## చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన పార్థసింహా రెడ్డిని నూతన ఆర్డీవోకు మున్సిపల్ ప్రతినిధుల ఘన సన్మానం



చేవెళ్ల, (జనంసాక్షి): అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. తాజాగా చేవెళ్ల ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె.పార్థసింహా రెడ్డిని శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రాంత అభివృద్ధికి పరస్పర సహకారం అవసరమని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించేందుకు ఆర్డీవో కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఆర్డీవో కె.పార్థసింహారెడ్డి మాట్లాడుతూ... ప్రజల సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందిస్తానని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగి రెడ్డి, కృష్ణానాయక్, మాజీ ఉప సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, నాయకులు అత్తెల్లి రవీందర్ రెడ్డి పాల్గొని నూతన బాధ్యతల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## కుమ్మెర గ్రామ బాధితులకు ఆర్థిక సహాయం అందించిన ఎంపీ మల్లు రవి

### కుటుంబానికి ఇల్లు, ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని హామీ



ముషీరాబాద్ (జనంసాక్షి): నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఇటీవల జరిగిన సంఘటన కు సంబంధించి బాధితులను శనివారం బాగ్లింగంపల్లిలోని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యాలయంలో నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన వంతు సహాయంగా సొంత రూ.లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. బాధితుల కుటుంబానికి ఇల్లు ఒకరికి ఉద్యోగం ఇప్పించేలా కృషి చేస్తాననీ హామీ ఇచ్చారు. బాధితుల రక్షణకై కలెక్టర్, డిజిపి, ఎస్పీలతో మాట్లాడతానని బాధ్యులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ మాట్లాడుతూ పోలీసులు ఇంతవరకు నిందితులపై కేసు నమోదు చేయలేదని తక్షణమే కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబాన్ని పిఓడబ్ల్యు నాయకురాలు సంధ్య, పరామర్శించారు.

## మంచి పోషకాహారంతో చిన్నారులకు శరీరానికి మనసుకు శక్తినిస్తుంది

### బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ



నిజాంపేట్ ఫిబ్రవరి 28 (జనంసాక్షి): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లోని సన్ రైస్ మోడల్ స్కూల్ లో శనివారం పోషకాహార దినోత్సవం కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలియజేస్తూ సరిగ్గా సమయానికి ఆహారం తీసుకోవాలని. ఆహారమే మీ ఔషధంగా ఉండనివ్వండిబీ మీ ఔషధమే మీ ఆహారమనీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ జక్కుల శ్రీనివాస్ , బీఆర్ఎస్ దుండిగల్ సర్కిల్ జనరల్ సెక్రెటరీ కొల్తూరు మల్లేష్ ముదిరాజ్, పాక్స్ వైస్ చైర్మన్ నల్లూరి కృష్ణ, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, ఈ శ్రీనివాస్, యువ నాయకులు విష్ణు, స్కూల్ యాజమాన్యం, పాల్గొన్నారు.

## నేటి సమాజంలో విద్యార్థులు శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలి

### జడ్.పి.హెచ్.ఎస్‌లో ఘనంగా సైన్స్ డే వేడుకలు



బొంరాస్ పేట, దుద్యాల ఫిబ్రవరి 28 (జనంసాక్షి): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సైన్సు ఉపాధ్యాయులు ముకుందా రెడ్డి,శ్రీనివాస్,రమేష్ ఆధ్వర్యంలో సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రధానోపాధ్యాయులు మల్లప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు మల్లప్ప, ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల యొక్క అంతర్గత నైపుణ్యత శక్తి,శాస్త్రీయ శక్తిని వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు.నేటి ఆధునిక సమాజంలో ఏఐ వంటి శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించిన సమాజంలో మనమందరం పోటీ తత్వాన్ని ఎదుర్కోవాలంటే విద్యార్థులు అందరూ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు,అభయ్ కుమార్,రవి నాయక్,మాధవి,సాలీబాయ,నవీన పాల్గొన్నారు.

## బొంరాస్ పేట జడ్పీహెచ్ఎస్‌లో సైన్స్ ఎగ్జిబిషన్




బొంరాస్ పేట, ఫిబ్రవరి 28 (జనంసాక్షి): మండల కేంద్రంలోని పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు,మండల విద్యాధికారి హరిలాల్ ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మహేంద్ర గురూజీ( మోటివేషన్ స్పీకర్) కెరియర్, లైఫ్ స్కిల్ గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ నమూనాలను ఎస్ఏపీ కళాశాల రిటైర్డ్ జీవశాస్త్ర అధ్యాపకుడు ముత్తారెడ్డి తిలకించారు. భావి భారతంలో విద్యార్థులు సైన్స్ పైన అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ వక్తలు చెప్పిన మాటలను విద్యార్థులు క్రమం తప్పకుండా పాటించడం ద్వారా విద్యార్థుల జీవితంలో మార్పులు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్సిలు గౌడ్,అడ్వకేట్ సంతోష్,ఉప సర్పంచ్ నందిని, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగా పరమేశ్వరి దేవాలయంలో రాజగోపుర నిర్మాణానికి భూమి పూజ

రాజేంద్రనగర్, (జనంసాక్షి): గంగా పరమేశ్వరి దేవాలయంలో రాజగోపుర నిర్మాణానికి భూమి పూజ సబ్జిమండి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ గంగా పరమేశ్వరి పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో రాజగోపుర నిర్మాణానికి శనివారం శుభారంభం జరిగింది. రాజగోపుర నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమాన్ని శ్రీశ్రీశ్రీ హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి చేతుల మీదుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్నల శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి ఆనందిసి వేణు బాబు , ఉపాధ్యక్షులు నాసా నర్సింగ్ రావు , కేశవులు , ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రం శివశంకర్ , కోశాధికారి తత్తరి హేమంత్ తదితర గంగపుత్ర సంఘం, గోపుర నిర్మాణ కమిటీ పదాధికారులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాజగోపుర నిర్మాణంతో దేవాలయ వైభవం మరింత పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



## పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన పేదల పెన్నిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్



బొంరాస్ పేట, దుద్యాల ఫిబ్రవరి 28 (జనంసాక్షి): పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన పేదల పెన్నిధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని దుద్యాల మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవి నాయక్ అన్నారు.శనివారం మండల పరిధిలోని సంగ్రంకుంట తండాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారు కవితబాబ్యా రాథోడ్ గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హౌసింగ్ ఏఈ సుష్మిత, సర్పంచ్ మాణిక్య నాయక్ తో కలిసి గృహప్రవేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్, రతన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గారు..కంకర తెలిన రోడ్లపై కనికరమేది?

మంచినీటి సమస్యలు తీర్చకుండా ఎమ్మెల్యే సొంత అభివృద్ధి మీదే దృష్టి పెడుతున్నారని మండల కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపించారు. నవాబుపేట్ మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ కాలే యాదయ్య సొంత మండలాన్ని నలిగి పారేస్తున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచన లేదని తీవ్రంగా విమర్శించారు. రోడ్లు సరిచేసి ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు చిన్నప్పటి నుంచే
# శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా**

చేవెళ్ల,ఫిబ్రవరి 28 (జనంసాక్షి) విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి పాఠశాలలో శాస్త్రీయ చైతన్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు, ప్రయోగాలు, సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన పునరుత్పాదక శక్తి వనరులు, పర్యావరణ పరిరక్షణ, స్మార్ట్ సిటీ నమూనాలు, నీటి సంరక్షణ పద్ధతులు, సైన్స్ ఆధారిత ఆవిష్కరణలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు తమ ప్రాజెక్టుల పని విధానం, ఉపయోగాలను వివరంగా వివరిస్తూ శాస్త్రీయ అవగాహనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా మాట్లాడుతూ... విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండి పరిశోధనా మనోభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విజ్ఞానం సమాజ అభివృద్ధికి కీలకమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.




## రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 9న ఢిల్లీలో కిసాన్-మజ్దూర్ పార్లమెంట్

**మార్చి 1 నుంచి గ్రామాల్లో సంయుక్త కిసాన్ మోర్చా ప్రచారం**

**ముషీరాబాద్, ఫిబ్రవరి 28 (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మార్చి 1 నుండి గ్రామాల్లో ప్రచారం, రాష్ట్రపతికి వినతి పత్రాలు పంపడం మార్చి 9న ఢిల్లీలో కిసాన్ మజ్దూర్ పార్లమెంటు నిర్వహిస్తామని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటించింది. ఈ మేరకు శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేశారు విలేకరుల సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్, బి రాము, డి జి ప్రసాద్,మండల వెంకన్న, బుర్రి ప్రసాద్, జక్కుల వెంకటయ్య, మామిడాల బిక్షపతి , విజయ్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని, 4 లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ బిల్లు 2025, విత్తన బిల్లు 2025 ఉపసంహరించాలని, విబి జిఆర్ఏఎంబి చట్టం 2025 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

గ్రామసభలు నిర్ణయించిన విధంగా గ్రామీణ ప్రజలకు పని హామీ ఇచ్చే ఎంఎన్ ఆర్ఈజిఏ ను రద్దు చేస్తూ విబి జిఆర్ఏఎంబి చట్టాన్ని విధించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. బహుళ జాతి కంపెనీల విత్తనాలను దిగుమతి చేసుకోవడం, ఇష్టానుసారంగా వసూలు చేసే స్వేచ్ఛ , విత్తనాల బ్లాక్ మార్కెటింగ్ చేయడానికి అనుమతించే కొత్త విత్తన బిల్లును ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం భారతదేశం యొక్క సార్వభౌమత్వాన్ని , స్వావలంబనను అమెరికాకు అప్పగించిందని. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్నదని జీఎస్టీ వసూళ్లలో రాష్ట్రాలకు 60 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల నిర్వహిస్తున్న పోరాటానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే రకంగా ప్రధాన ప్రతిపక్షం అండగా నిలబడాలని కోరారు.




- అంతర్జాతీయ మాథమెటిక్స్ ఒలింపియాడ్స్ 46 గోల్డ్ మెడల్స్
- నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ లో 31 గోల్డ్ మెడల్స్
- అభినందించిన విజయరత్న యాజమాన్యం

# అద్భుత ప్రతిభ కనబరిచిన విజయరత్న విద్యార్థులు

**బోడుప్పల్-జనంసాక్షి :**విజయరత్న స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి అంతర్జాతీయ ఒలంపియాడ్ లో గోల్డ్ మెడల్స్ సాదించారని స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్టి ప్రకటన ద్వారా తెలిపారు.అంతర్జాతీయ స్థాయి ఒలింపియాడ్స్ లో 2025-26 సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ మాథెమటిక్స్ ఒలింపియాడ్ లో 46 గోల్డ్ మెడల్స్,జోనల్ మెడల్స్ 3,జాతీయ సైన్స్ ఒలింపియాడ్‌లో 31 గోల్డ్ మెడల్స్,అంతర్జాతీయ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్‌లో 34 మెడల్స్, జోనల్ మెడల్ 1,అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో 28 మెడల్స్ సాదించి మొత్తం 142 మెడల్స్ సాధించిన పాఠశాలగా విజయరత్న విజయ డంఖ మోగించింది.విద్యార్థులు సాధించిన గోల్డ్ మెడల్స్,ప్రశంసా పత్రాలను విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్స్ కె.విజయసేనా రెడ్డి,ఎం. నరేంద్రనాథ్,ఎం. నరసింహ్మారావు,కె. శ్రీనివాస్ రెడ్డిలు అందించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులను ప్రశంసిస్తూ ఈ ఘనత మాకు గర్వకారణమని వారి పట్టుదల కృషి విజయం పట్ల చూపిన అంకితభావమని ప్రశంసించారు. ఉపాధ్యాయ బృందం నిర్విరామ శిక్షణ తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల నిరంతర కృషికి అద్దం పడుతోందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలను సాధించాలని కోరుకుం టున్నామని అన్నారు.మెడల్స్ పొందిన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

**ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం....**

జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని విజయరత్న పాఠశాలలో విద్యార్థులు సైన్స్ ఫేర్ రకరకాల జీవ, భౌతిక,రసాయనిక అంశాలతో కూడిన పలు ప్రాజెక్ట్ నమూనాలు తయారు చేసి వాటి పనితనాన్ని చాలా చక్కగా వివరించారు.అలాగే డిఎన్ఏ నిర్మాణం, జీర్ణ వ్యవస్థ పనితీరు నీటి ద్వారా విద్యుత్ తయారీ, వర్షపు నీటిని పొదుపు చేయు ప్రక్రియ,వ్యవసాయ రంగాలలో వచ్చే ప్రకృతి విపత్తులను ముందుగా పసిగట్టే సెన్సార్ ని తయారు చేసి దాని పని విధానాన్ని వివరించారని తెలిపారు.ఆధునీక సమాజంలో రోబో పని తీరు వాటి అవసరం సామర్థ్యాలను గురించి టెక్నాలజీ ని ఎలా వినియోగించుకోవాలో సవివరంగా వివరించి భవిష్యత్తు తరాలలో ఎలాంటి టెక్నాలజీ ఉండబోతుందో చూపినట్లు తెలిపారు.






